# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

ఆదివారం 29 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 29, 2023
NAGARKURNOOL
పేజీలు PAGES : 12


- చేతగాని కాంగ్రెస్‌ను శాశ్వతంగా బొందపెట్టాలె
- 60ఏండ్లు పాలించి అచ్చంపేటను అధోగతిపాలు చేశారు
- బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

8



మన్ననూర్‌లో విప్ గువ్వల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

## ఓటమి భయంతోనే.. దాడులు

- కాంగ్రెస్, బీజేపీ నుంచి గులాబీ పార్టీలోకి భారీగా చేరికలు



- సమైక్య పాలనలో ఉన్నత విద్య అందని ద్రాక్షే..
- ఎమ్మెల్యే బీరం కృషితో విద్యావనంగా కొల్లాపూర్
- పీజీతోపాటు పాలీటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తు విద్యార్థులు, మేధావులు

## నిరక్షరాస్యత నుంచి అక్షర వనంలోకి.

సమైక్య పాలనలో లేబర్ ప్రాంతంగా ఉన్న కొల్లాపూర్‌లో అక్షరాలు నేర్చుకునేందుకు అష్టకష్టాలు పడాల్సి వచ్చేది. ఉన్నత విద్య పొందాలంటే వనపర్తి, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తితోపాటు రాయలసీమ ప్రాంతంలోని కర్నూల్‌కు వెళ్లేవారు. పిల్లలను దూరం పంపించే స్థోమత లేని వారు తమతోపాటు పట్టణాల్లో పనులకు తీసుకొని వెళ్లేవారు. 'కోన్‌పూ చ్‌తా కొల్లాపూర్' సామెత వెనుక నిరక్షరాస్యత అలంకార ప్రాయంగా ఉండేది. తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించడంతో నేడు విద్యావనంగా మారుతున్నది. విద్యావంతుడైన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి స్వతహాగా విద్యపై మక్కువ ఉండడంతో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో పీజీ కళాశాల ఏర్పాటుతోపాటు పాలీటెక్నిక్ కళాశాల మంజూరు చేయించడంతో కొల్లాపూర్ ప్రాంతం సరస్వతీ నిలయంగా మారుతున్నది.

- కొల్లాపూర్ రూరల్, అక్టోబర్ 28

4

# మొండిచేయి

## కాంగ్రెస్‌లో అసమ్మతి సెగలు

కాంగ్రెస్ 'హస్త'వ్యస్తంగా మారింది. అధిష్టానం 45 మందితో అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులను ప్రకటించడంతో పార్టీలో అసమ్మతి భగ్గుమన్నది. ఇప్పటికే మొదటి విడుత కేటాయింపులో టికెట్లు దక్కని వారి నుంచి ఆగ్రహజ్వాలలు రగులుతుండగా.. తాజాగా రెండో విడుతతో అసమ్మతికి ఆజ్యం పోసినట్లైంది. సర్వేల్లో గెలుస్తారని ప్రకటించిన వారి పేర్లు గల్లంతు కావడంతో ఆశావహులు నిరాశకు గురయ్యారు. జడ్చర్లలో ఎర్రశేఖర్‌కు, దేవరకద్రలో ప్రదీప్‌గౌడ్‌కు రెడ్ సిగ్నల్ ఇవ్వగా.. వనపర్తిలో మేఘారెడ్డికి, మక్తల్ సీటు ఆశించిన సీతమ్మకు ఊహించని షాక్ తగిలింది. దీంతో పార్టీ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్యారాచూట్ నేతలకు టికెట్లు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగం జనార్దన్‌రెడ్డి తీవ్ర మనోవేదనకు గురయ్యారు. తన జీవితంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి రాలేదన్నారు. వెంటనే అభ్యర్థులను మార్చాలని అధిష్టానానికి అందరూ అల్టిమేటం జారీ చేశారు. గెలిచే సత్తా ఉన్నా.. తమకు టికెట్లు ఎందుకు కేటాయించలేదని నిలదీశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే అన్యాయం చేశారని ఆవేదన చెందారు. ఏది ఏమైనా వారికి మద్దతిచ్చేది లేదన్నారు. అవసరమైతే కాంగ్రెస్ రెబల్స్‌గా రేసులో ఉంటామని కొందరు చెబుతుండగా.. మరికొందరు భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

- మహబూబ్‌నగర్, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

- ఎర్రశేఖర్, సీతమ్మ, ప్రదీప్‌గౌడ్, మేఘారెడ్డికి షాక్
- సర్వేల్లో గెలుస్తారన్న వారి పేర్లు గల్లంతు
- టికెట్లు కేటాయించకపోవడంతో తీవ్ర అసహనం
- అభ్యర్థులను మార్చాలని అధిష్టానానికి అల్టిమేటం
- రెండో విడుత టికెట్ల జాబితాతో ఆశావహుల నిరాశ
- రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు

సెంటర్ స్ప్రెడ్‌లో..



- గెలిచే సత్తా ఉన్నా.. టికెట్లు ఎందుకివ్వలేదని ఎక్కడికక్కడ నిలదీత
- అన్యాయం చేశారని అసమ్మతి నేతల ఆగ్రహం
- భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరికలు
- చిన్నారెడ్డికి మద్దతిచ్చేది లేదన్న మేఘారెడ్డి వర్గం
- అయోమయంలో హస్తం పార్టీ శ్రేణులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

వివరాలు 8లో..

## కాంగ్రెస్‌ను ఎవరూ నమ్మరు

- కర్ణాటకలో ఇచ్చిన గ్యారెంటీలకే దిక్కులేదు
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి
- ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

## అభివృద్ధి కోసం.. ఆశీర్వదించండి

వివరాలు 8లో..

- అన్నివర్గాల సంక్షేమమే బీఆర్‌ఎస్ ధ్యేయం
- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- పెంట్లవెల్లిలో ఎన్నికల ప్రచారం